నత్తనడకన జీపీ భవనాల నిర్మాణం



బ్రాహ్మణపల్లిలో ప్రారంభోత్సవానికి నోచుకోని జీపీ భవనం


బంజపల్లిలో అర్ధంతరంగా నిలిచిన జీపీ భవనం

- అద్దె భవనాలలో నుంచి జీపీల పాలన
- పట్టించుకోని అధికార యంత్రాంగం

నిజాంసాగర్(జుక్కల్):గ్రామ పంచాయతీలలో జీపీ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించేందుకు నిధులు మంజూరైనా పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. సొంత భవనాలు లేకపోవడంతో జీపీ కార్యాలయాలు గ్రామ చావిడీలు, కమ్యూనిటీ హాల్‌లలో కొనసాగిస్తున్నారు. భవనాల నిర్మాణానికి ఈజీఎస్ నిధులు కేటాయించినా పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. నిజాంసాగర్ మండల కేంద్రంలోని బంజపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం సొంత భవన నిర్మాణం కోసం రూ.20 లక్షలు మంజూరు అయ్యాయి. గత ప్రభుత్వంలో నిధులు రావడంతో కాంట్రాక్టర్లు పనులు చేపట్టారు. నిర్మాణ పనులపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. ఆ గ్రామ పంచాయతీకి సొంత భవనం లేకపోవడంతో ప్రస్తుతం కమ్యూనిటీ హాల్‌లో కార్యాలయం కొనసాగిస్తున్నారు. కొన్ని నెలల క్రితం భవన నిర్మాణ పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయి. అయినా పనుల వైపు అధికారులు కన్నెత్తి చూడటం లేదు.


ముస్తాబైన జీపీ భవనం మూలకు..

బ్రాహ్మణపల్లి జీపీకి సొంత భవనం లేకపోవడంతో చావిడి(కచీరు)లో పంచాయతీ పాలన కొనసాగిస్తున్నారు. ఆ జీపీకి సొంత భవన నిర్మాణం కోసం అప్పట్లో ఈజీఎస్ కింద రూ.20 లక్షలు మంజూరు చేశారు. దాంతో గ్రామ పొలిమేరల్లో పంచాయతీ కార్యాలయానికి సొంత భవన నిర్మాణ పనులు పూర్తి చేశారు.కానీ జీపీ భవన నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌కు రూ. 2.7 లక్షల బిల్లులు రావాల్సి ఉంది. ఏడాది కిందటే భవన నిర్మాణం పూర్తి చేసినా ఇంత వరకు ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. అన్నిహంగులతో జీపీ భవనం సిద్ధమైనా ప్రారంభోత్సవానికి నోచుకోక ముళ్లపొదల మధ్యన మూలుగుతుంది. అధికారులు స్పందించి పనులపై దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు ప్రారంభం

సాక్షి ఎఫెక్ట్..

నిజాంసాగర్(జుక్కల్): మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు పునఃప్రారంభమయ్యాయి. సబ్ స్టేషన్ నిర్మాణం జరిగేనా..! అంటూ గతేడాది డిసెంబర్ 26న సాక్షి దిన పత్రికలో వచ్చిన కథనానికి ట్రాన్స్‌కో అధికారులు స్పందించారు. నిర్మాణ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్‌తో ట్రాన్స్‌కో ఉన్నతాధికారులు మాట్లాడి సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. కాంట్రాక్టర్ స్పందించి నిర్మాణ పనులు పునఃప్రారంభించారు. దీంతో స్థానిక గ్రామాల ప్రజలు, రైతులు సాక్షికి కృతజ్ఞతలు తెలిపారు.


ప్రారంభమైన బేస్‌మెంట్ పనులు

కామారెడ్డి రోటరీ క్లబ్‌కు 20 కుట్టు మిషన్లు

కామారెడ్డి అర్బన్: హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ రోటరీ క్లబ్(బీజీఆర్ మైనింగ్ అండ్ ఇన్‌ఫ్రా) సామాజిక బాధ్యతలో భాగంగా 309 కుట్టు మిషన్లు అందజేయగా కామారెడ్డి రోటరీ క్లబ్‌కు 20 కుట్టు మిషన్లు కేటాయించినట్లు క్లబ్ అధ్యక్షుడు పి.రాజనర్సింహారెడ్డి, పూర్వ అధ్యక్షుడు పబ్బ జగన్నాథం తెలిపారు. ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కుట్టు మిషన్లు అందించినట్లు వారు పేర్కొన్నారు. కామారెడ్డి ప్రాంత పేద మహిళలకు త్వరలోనే అందిస్తామని వారన్నారు.

నూతన సంవత్సరం క్యాలెండర్ల ఆవిష్కరణ


త్రిలింగేశ్వరాలయ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): తాండూర్ శివారులో గల త్రిలింగేశ్వరాలయానికి సంబంధించి 2025 క్యాలెండర్‌ను హైద్రాబాద్‌లో ఆదివారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దత్తు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్, మాల్తుమ్మెద సొసైటీ మాజీ చైర్మన్ రాంచందర్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాల జంగం కుల మహేశ్వర సంఘం ఆధ్వర్యంలో..


బీబీపేట పీఎస్‌లో ఆవిష్కరిస్తున్న పోలీసులు

బీబీపేట: మండలంలోని మాల జంగం కుల మహేశ్వర సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక పోలీసు స్టేషన్‌లో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. పోలీసు సిబ్బందికి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు లింగం, ఉపాధ్యక్షుడు బోరంచ రాజు, లింగం కార్యదర్శులు పెంటయ్య, ఈశ్వర్, రాజలింగం, సభ్యులు పాల్గొన్నారు.

కిసాన్ మున్నూరుకాపు సంఘం..


ఆవిష్కరిస్తున్న కిసాన్ మున్నూరుకాపు నేతలు

కామారెడ్డి అర్బన్: పట్టణ పరిధిలోని దేవునిపల్లి కిసాన్ మున్నూరుకాపు సంఘం క్యాలెండర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కె.గోవర్ధన్, ప్రతినిధులు పంతులు శ్రీనివాస్, ఆముదాల భానుశంకర్, జెన్నయ్య, బి.శంకరయ్య, కాసం రాజయ్య, నక్క రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ


డైరీ ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి

బాన్సువాడ: ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నూతన డైరీని ఆదివారం ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన నో పెన్షన్ సర్టిఫికెట్ వచ్చేలా చూస్తానని, 2017 పేస్కేల్ ఏరియర్స్ డబ్బులు చెల్లించే విధంగా ప్రభుత్వం, ఆర్టీసీ యజమాన్యం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు శంకర్, కౌసర్, సీరాజుల్లా, ఫరీద్, యేషయ్య, గంగారం, నాగనాథ్, సాయన్న, మారుతి, ప్రభు, కరీం, జీకే.గౌడ్ తదితరులున్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన



పిట్లం(జుక్కల్): జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని ధర్మారం టోల్‌ప్లాజా వద్ద ఆర్‌టీఏ అధికారులు వాహనాలకు రేడియం స్టిక్కర్లు అతికించి వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా రోడ్డు భద్రతా మాహోత్సవాలు నిర్వహిస్తున్నాయన్నారు. స్కూల్ పిల్లలు, డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. వాహనాలను అతివేగంతో నడపొద్దని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని, సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. ఇన్‌చార్జి ఎంవీఐ సుభాష్, ఏఎంవీఐ రజని, ఆర్‌టీఏ సిబ్బంది పాల్గొన్నారు.

బేగంపూర్ చౌరస్తాలో..

పెద్దకొడప్‌గల్(జుక్కల్): ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఏఎస్సై రాములు అన్నారు. ఆదివారం బేగంపూర్ చౌరస్తాలోని 161 జాతీయ రహదారిపై ప్రజలకు రోడ్డు భద్రత పట్ల ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హైవే అధికారి సౌరప్రతాప్, పోలీస్ సిబ్బంది సాయి శివ, రమేష్, జైపాల్ రెడ్డి, అంజి తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపొద్దు


లింగంపేటలో డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు చేస్తున్న పోలీసులు..

లింగంపేట(ఎల్లారెడ్డి): మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఎస్సై సుధాకర్ సూచించారు. ఆదివారం ఆయన సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ ముందు వాహనాల తనిఖీ నిర్వహించారు. పలు వాహనాలు తనిఖీ చేసి డ్రంక్‌అండ్‌డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేశారు.

జాగ్రత్తలు పాటించాలి


మాట్లాడుతున్న ఎస్సై శివకుమార్

నిజాంసాగర్(జుక్కల్): రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రైవర్లు, వాహన చోదకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్థానిక ఎస్సై శివకుమార్ పలు సూచనలు చేశారు. ఆదివారం మండలంలోని మాగి గాయత్రి కర్మాగారం వద్ద లారీల డ్రైవర్లు, ద్విచక్రవాహనదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దిచక్రవాహనాలపై పరిమితికి మించి ప్రయాణం చేయవద్దన్నారు.

సమాచారం..

■ మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు ఆహ్వానం

బాన్సువాడ రూరల్: మండలంలోని కొత్తాబాది తెలంగాణ మోడల్ స్కూల్‌లో 2025–26 విద్యాసంవత్సరానికి అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని ప్రిన్సిపల్ కమల్ కిశోర్ ఆదివారం తెలిపారు. ఆరో తరగతిలో పూర్తి సీట్లతో పాటు 7, 8, 9, 10వ తరగతుల్లో మిగులు సీట్లకు ఆన్‌లైన్‌లో ఈనెల 6నుంచి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఫిబ్రవరి 28 వరకు అవకాశం ఉందన్నారు. ఏప్రిల్ 13న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు.

సదాశివనగర్‌లో..

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ప్రవేశం పొందటానికి సోమవారం నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రాజిరెడ్డి తెలిపారు. ప్రస్తుతం చదువుతున్న పాఠశాల నుంచి బోనాఫైడ్, రెండు పాస్ ఫోర్టు సైజ్ ఫోటోలు జత చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు రూ.125, ఓసీ విద్యార్థులకు రూ.200 ఫీజు చెల్లించాలన్నారు. అలాగే 7వ తరగతి నుంచి పదో తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయనున్నట్లు తెలిపారు.

సంక్షిప్తం

జోరందుకున్న చెరుకు క్రషింగ్

సదాశివనగర్(ఎల్లారెడ్డి): అడ్లూర్‌ఎల్లారెడ్డి గాయత్రి షుగర్స్ ఫ్యాక్టరీలో చెరుకు క్రషింగ్ జోరందుకుంది. శనివారం నాటికి లక్షా 83 వేల 22 టన్నుల క్రషింగ్ జరిగినట్లు ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రావు తెలిపారు. పర్మిట్ల ఆధారంగా చెరుకును గానుగకు తరలిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.


బాధిత కుటుంబానికి చేయూత

మాచారెడ్డి: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు నర్సింలు అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ తరఫున బాధిత కుటుంబానికి రూ.5 వేల సహాయాన్ని అందించారు. బీఆర్ఎస్ నాయకులు కృష్ణారెడ్డి, నారాయణ, బాల్రాజ్ గౌడ్, రాజు, ప్రశాంత్ ఉన్నారు

రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు తరలిన నేతలు

బాన్సువాడ రూరల్: హైదరాబాద్‌లోని కులీ కుతుబ్ షా మైదానంలో నిర్వహించనున్న రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు బాన్సువాడ మండలం నుంచి పలువురు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు తరలివెళ్లారు. సదస్సుకు రాజ్య సభ సభ్యుడు, ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇమ్రాన్ ప్రతాప్ ఘడీ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని వారు తెలిపారు. నాయకులు ఖాలెక్, అలీబిన్ అబ్దుల్లా, అఫ్రోజ్, యూసుఫ్, తదితరులున్నారు.

అందరి సహకారంతో ఆలయ అభివృద్ధి



దోమకొండ: అందరి సహకారంతో పెద్దమ్మ ఆలయ అభివృద్ధి పనులు చేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు పున్న లక్ష్మణ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సంఘ సభ్యులు, కుల పెద్దలతో సర్వసభ్య సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆలయ అభివృద్ధికి సంబంధించిన విషయాలను సమావేశంలో వివరించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు, కుల పెద్దలు, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ ప్రతినిధులకు సన్మానం

దోమకొండ: మండల కేంద్రంలోని పలు ఆలయాలకు కమిటీ ప్రతినిధులుగా నియమితులైన వారిని ఆదివారం మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు. శివరామ్ మందిర్ ఆలయ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన కొండ అంజయ్య.. లక్ష్మీనారాయణ ఆలయ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన బాపురెడ్డి, పాలకవర్గ సభ్యులను వారు శాలువాలతో సన్మానించారు. శివరాం మందిర్, లక్ష్మీనారాయణ ఆలయ పాలకవర్గ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



క్లుప్తంగా

గెస్ట్ లెక్చరర్ల సమస్యలను పరిష్కరించాలి

కామారెడ్డి టౌన్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బోధిస్తున్న గెస్ట్ లెక్చరర్ల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు వినయ్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గెస్ట్ లెక్చరర్లకు సమయ ప్రాతిపదికన వేతనాన్ని రద్దు చేసి సుప్రీం కోర్టు తీర్పు మేరకు కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించి వారిని క్రమబద్ధీకరించాలని పేర్కొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు వైద్య పరీక్షలు



ఎల్లారెడ్డి రూరల్: వెంకటాపూర్ అగ్రహారం గ్రామంలో భవన నిర్మాణ కార్మికులకు ఆదివారం వైద్య పరీక్షలు నిర్వహించారు. గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరంలో భవన నిర్మాణ కార్మికులకు రక్త పరీక్షలు చేశారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

ఫరీదుపేట వాసికి పండుగ సాయన్న పురస్కారం



మాచారెడ్డి/పిట్లం: పాల్వంచ మండలం ఫరీదుపేట గ్రామానికి చెందిన జానపద కళాకారుడు కర్రోల్ల దేవాగౌడ్ ఆదివారం హైదారాబాద్‌లో పండుగ సాయన్న రాష్ట్ర స్థాయి సేవా పురస్కారాన్ని అందుకున్నారు. జానపద కళారంగంతో పాటు ఆయా రంగాల్లో చేస్తున్న దేవాగౌడ్ సేవలను గుర్తించిన సాయన్న ఫౌండేషన్ చైర్మన్ శివ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఆయన పిట్లంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు.

అథ్లెటిక్స్‌లో ప్రతిభ.. సన్మానం



కామారెడ్డి టౌన్: హైదరాబాద్ గచ్చిబౌలిలో జరిగిన అథ్లెటిక్స్ రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ చాటి నాలుగో స్థానంలో నిలిచిన గెరిగంటి లక్ష్మీనారాయణను మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, పట్టణ ఆర్యవైశ్య అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో 45వ వార్డు కౌన్సిలర్ పిట్ల వేణు, కో–ఆప్షన్ సభ్యుడు మాసుల లక్ష్మీనారాయణ, మాజీ కౌన్సిలర్ సంగిమోహన్‌లు, పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శికి..



దోమకొండ: పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఇటీవల ఎన్నికైన సంఘమేశ్వర్ గ్రామానికి చెందిన పుట్ట శ్రీనివాస్‌రెడ్డిని ఆదివారం సంఘం ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు సన్మానించారు. మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు పన్యాల శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోడ రాజేంద్రప్రసాద్, కార్యదర్శి రామరాజు, సింగిల్ విండో చైర్మన్ పన్యాల నాగరాజ్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ తిర్మల్‌గౌడ్, మాజీ సర్పంచ్ నల్లపు శ్రీనివాస్, జనగామ గ్రామ మాజీ సర్పంచ్ మట్ట శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ గజవాడ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితతో భేటీ



కామారెడ్డి క్రైం: బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జూకంటి ప్రభాకర్ రెడ్డి, పలువురు నాయకులు ఆదివారం హైద్రాబాద్‌లో ఎమ్మెల్సీ కవితను ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్సీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి సంబంధించిన విషయాలపై ఎమ్మెల్సీ కవిత పలు సూచనలు చేసినట్లు ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

సివిల్ సప్లయ్ హమాలీల అరెస్ట్


జంగంపల్లిలో హమాలీలు, కార్మిక సంఘం నేతలను అరెస్టు చేసి వ్యాన్‌లో తరలిస్తున్న పోలీసులు


పిట్లంలో..

భిక్కనూరు/పిట్లం/ఎల్లారెడ్డి:తమ డిమాండ్లు నెరవేర్చాలని జిల్లా వ్యాప్తంగా సివిల్ సప్లై కార్మికులు చేస్తున్న సమ్మె ఆదివారం ఐదో రోజుకు చేరింది. సమ్మెను విరమించి బియ్యం పంపిణీ చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేసినప్పటికీ కార్మికులు సమ్మె విరమించలేదు. దీంతో అధికారులు ఇతర కూలీలను పెట్టి ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద బియ్యం పంపిణీ చేయడంతో సివిల్ సప్లై హమాలీలు వారిని అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, సివిల్ సప్లయ్ హమాలీలను అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్లకు తరలించారు.


ఎల్లారెడ్డిలో సివిల్ సప్లయ్ గోదాం వద్ద..


బాన్సువాడలో ..

హమాలీల అరెస్ట్ సరికాదు

బాన్సువాడ/ కామారెడ్డి టౌన్ : న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా సమ్మె చేస్తున్న హమాలీలను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడం సరికాదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు దుబాస్ రాములు, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు నర్సింహారెడ్డి, జిల్లా అధ్యక్షుడు బాలరాజు, ఉపాధ్యక్షుడు దశరథ్‌లు అన్నారు. వారు బాన్సువాడ, కామారెడ్డిలలో వేర్వేరుగా మాట్లాడారు. వెంటనే అరెస్ట్ చేసిన హమాలీలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన హమాలీలతో పనులు చేయించడం సిగ్గుచేటని, అరెస్టులకు నిరసనగా నేడు కలెక్టరేట్ ముందు ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు.

రూ.15 వేలు ఇస్తామని చెప్పి రూ.12 వేలు ఇవ్వడమేంటి


నస్రుల్లాబాద్‌లో పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


బోర్లంలో..

నస్రుల్లాబాద్(బాన్సువాడ): కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 'రైతు భరోసా' ఎప్పుడు ఇస్తుందని ప్రశ్నిస్తూ బీఆర్ఎస్ నాయకులు నస్రుల్లాబాద్‌లో పోస్టర్లు ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ నాయకులు నర్సింలు గౌడ్ మాట్లాడుతూ..ఎకరానికి రూ.15 వేలు ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి న తర్వాత రూ.12 వేలు ఇస్తామడం రైతులను మో సం చేయడమేనన్నారు. నిరసనగా రైతు భరోసా ఎగ్గొట్టిన బాకీ సొమ్ములు పేరుతో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి ప్రతి గ్రామంలో అతికిస్తామన్నారు. నాయకులు టేకుర్ల సాయిలు, దేశపాక సాయిలు పాల్గొన్నారు.

బాన్సువాడ రూరల్: బోర్లంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మోచీ గణేశ్ ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు నిరసన ప్రదర్శన చేపట్టారు. గ్రామంలోని గాంధీ కూడలిలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించారు. ఆరుగ్యారంటీలు అమలు కావడం లేదని ఆరోపించారు. నాయకులు మమ్మాయి లక్ష్మణ్, మన్నె అనిల్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డి మండల అభివృద్ధికి సహకరించండి


ఎంపీ సురేశ్ షెట్కార్‌కు వినతి పత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నేతలు

రామారెడ్డి: రామారెడ్డి మండలానికి ఎంపీ నిధులను కేటాయించి అభివృద్ధికి కృషి చేయాలని ఆదివారం రామారెడ్డి మాజీ జెడ్పీటీసీ నారెడ్డి మోహన్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు గీరెడ్డి మహేందర్ రెడ్డి జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్‌కు వినతి పత్రం అందజేశారు. ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, మండలంలోని ప్రధాన ఆలయాల అభివృద్ధితో పాటు, మండల అభివృద్ధికి నిధులు కేటాయించాలని వారు కోరారు. మండలవాసులు నారెడ్డి మహిపాల్ రెడ్డి, బండి పోచయ్య, సుద్దాల లింగం, టంకరి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గాల ఎన్నిక

బాన్సువాడ మండల ఎస్టీటీ..

బాన్సువాడ : బాన్సువాడ మండల ఎస్టీటీ సంఘం నూతన కార్యవర్గాన్ని సంఘం వ్యవస్థాపకులు అయ్యాల సంతోష్ ఆధ్వర్యంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పవార్ హీరాలాల్, ఉపాధ్యక్షులుగా రాథోడ్ సంజయ్, నంద్యాల రవి, అందే పండరి, రమేష్‌నాయక్, ప్రధాన కార్యదర్శిగా పోతుగంటి వార్ హన్మండ్లు,

కోశాధికారిగా శ్రీనివాస్‌నాయక్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా అజ్మీరా విఠల్, శ్రీకాంత్, దశరథ్, శ్రీకాంత్‌రెడ్డి, సభావత్ లక్ష్మణ్, అమృత్ శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం నాయకులు సత్యనారాయణ, పర్వయ్య, హరిప్రసాద్ తదితరులున్నారు.



■ తాడ్వాయి మండల రెడ్డి సంఘం..



తాడ్వాయి (ఎల్లారెడ్డి): మండల రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ఆదివారం ఎన్నికైనట్లు సంఘం సభ్యులు తెలిపారు. అధ్యక్షుడిగా పొద్దుటూరి నవీన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జంగం నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఏనుగు రమేష్ రెడ్డి, కోశాధికారిగా కటికం రాజిరెడ్డి, సహాయ కార్యదర్శిగా పులగం రవీందర్ రెడ్డి, సలహాదారులుగా ఐదుగురిని, 30 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

■ కృష్ణాజీవాడి రెడ్డి సంఘం..



తాడ్వాయి(ఎల్లారెడ్డి): కృష్ణాజీవాడిలో ఆదివారం రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బద్దం అనీష్ రెడ్డి, కోశాధికారిగా ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శిగా బద్దం గోపాల్ రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణాజీవాడి గ్రామ సంఘం నుంచి గ్రామ వైకుంఠరథానికి రూ.51,000 విరాళంగా ఇచ్చినట్లు వారు తెలిపారు.